# టమాట రైతు సోదర సోదరిమణులకు సూచనలు

## టమాట పంటలో ఆకు మాడు తెగులు గుర్తించుట మరియు నివారణ

### లక్షణాలు:

- ఈ తెగుళ్ళు టమాట పంట మీద అన్ని భాగాల మీద మరియు అన్నీ దశలో సంక్రమిస్తుంది.
- ఎక్కువ తేమ మరియు చల్లటి కాలంలో టమోటా నర్సరీ నారు  పెరిగే దశలోనూ నారు నాటిన తరువాత కూడా సంక్రమిస్తుంది.
- ఈ తెగులు కాండం, కాండం మొదల్లో మరియు పై కొమ్మలో నల్లటి మచ్చతో ఉధృతంగా ఉంటుంది. కాండానికి పూర్తిగా సంక్రమిస్తే, అక్కడ ఏర్పడిన నల్లటి మచ్చలు ఎండిపోయి , మొక్క చనిపోతుంది.
- పంట దశలో క్రింది ఆకులలో సంక్రమిస్తుంది, తరువాత పై ఆకులకి సంక్రమిస్తుంది.



1) ఈ తెగులు అక్కడక్కడ విసిరేసినట్లుండే మెరుపు లేని చిన్న గోధుమ రంగు మచ్చల రూపంలో ఆకులపై కనిపిస్తుంది

2) బాగా పక్వంచెందిన మచ్చలు ఒక ఆకారం, లేకుండా ముధుర గోధుమ రంగుతో చిన్న చిన్న వలయాలు లేదా ఉంగరాలు ఏర్పడటం తెగులు ముఖ్య లక్షణం





3) ప్రక్కప్రక్కనే ఉన్న మచ్చలు కలిసిపోయినప్పుడు ఆకుల పై పెద్ద మచ్చలు, తెగులు సోకిన ప్రదేశాలు ఏర్పడటం వలన ఆకులు ఎండిపోతాయి.

4) లేత మొక్కల కాండంపై నల్లగా కలినట్లు మచ్చలు ఏర్పడుతాయి

# టమాట రైతు సోదర సోదరిమణులకు సూచనలు





5) కాయలపై ఆశిస్తే తొడిమ దగ్గర్ ఉండేభాగం పై నల్లటి మచ్చలు వలయాలతో ఏర్పడతాయి

## అనుకుల వాతావరణ పరిస్థితులు:

గాలిలో తేమ శాతం ఎక్కువ మరియు ఉష్ణోగ్రత 18◦C నుండి 30 ◦C ఉన్నప్పుడు చలి మంచు, పొడి వర్షం (5 మీ.మీ) ఉన్నప్పుడు మరియు  వర్ష కాలంలో ఎక్కువగా ఆశిస్తుంది
ఒత్తిడితో  లేదా సరిగా ఎరువులు ఇవ్వని మొక్కలను, పండు ఏర్పడే  దశలోనున్న మొక్కలకు సంభవిస్తుంద

## నివారణ:

- ఈ తెగులు నివారణ కొరకు – డైఫెనోకోనోజోలె లేదా ఫామోక్సాడాన్ లేదా అజాక్సిస్ట్రాబిన్SC 3% ను 0.5 ml/లీ నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా కాపర్ హైడ్రాక్సైడ్ 2 గ్రా/లీ నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా పైరక్లోస్ట్రోబిన్ లేదా సైమోక్సానిల్ + ఫామోక్సాడాన్ లేదా  థైయోఫనేట్ మిధైల్,  వంటి తెగులు నివారణ మందులను వాడాలి. మొక్క క్రిందున్న ఆకులు మరియు ఆకు క్రింది భాగం పూర్తిగా  తాడిపేటట్లు పిచికారి చేసుకోవాలి
- వ్యాధి తీవ్రంగా ఉన్నప్పుడు 7 -11 వ్యవధిలో నివారణ మందులను మార్చి మార్చి పిచికారి చేయాలి
- వర్షం పడినతరువాత తెగులు వ్యాప్తి చెందకుండా మొక్క ఎండిన తరువాత తెగుల నివారణ మందులు పిచికారి చేసుకోవాలి
- మొక్కలు ఒత్తిడికి గురి కాకుండా మంచి ఎరువుల యాజమాన్య పద్ధత్తులు పాటించాలి
- తెగుళ్ళు సంక్రమించకుండా క్రింది భాగామునున్న అకులును కత్తరించి తీసేవేయాలి
- పంట ముగిసిన తరువాత , పంట వ్యర్థాలను తీసివేసి  పొలంను శుభ్రంగా ఉంచుకోవాలి
- ఈ తెగులు తీవ్రంగా ఉన్న చోట 3-4 సంవత్సరాలు చిరు ధాన్యపు పంటలతో (మొక్క జొన్న, జొన్న, సామ, కొర్రలు) పంట మార్పిడి చేసుకోవాలి.